# 'భారతదేశంలో ఓ భార్య'

పర్వతనేని గంగాధరరావు

''రాజీ ఈ రాత్రి నీవు ఎంత అందంగా ఉన్నావంటేనూ "

" "

"ఈ చీర ఎప్పుడు కొన్నావ్ రాజీ నీకు ఎంత అందంగా ఉందో నీది వెష్టు సెలెక్షను అనుకో "

" "

"పార్టీలో నిన్ను చూస్తూంటే ఎంత గర్వపడ్డానో నీ అందానికి ఈ సెంటు ఎప్పుడు కొన్నావ్ "

" "

"మాట్లాడవే రాజీ ఈరాత్రి నీవు ఆ చీర మార్చుకోవద్దు రాజీ డియర్ "

"మీరు కొంచెం బయటకు వెళతారూ? "

"ప్లీజ్ ఆ చీర మార్చుకోవద్దు "

" "

"రాజీ ప్లీజ్ అలా ముభావంగా ఉండద్దు మతి పోతూంది నిన్ను చూస్తూంటే నిజానికి చాలా అసూయగా ఉంది ఆ పార్టీలో రావుతో నీవు అంత సరదాగా మాట్లాడుతూంటే నా వళ్ళు మండి పోయింది అందరి కళ్ళూ నీమీదే ఉన్నాయి "

"తప్పా' "

"తప్పని గాదు కాని "

మీరేగా చెప్పారు మన స్థాయికి మనలాంటి క్లాసు వాళ్ళతోనే స్నేహం చేయాలనీ సరదాగా పార్టీలలో ఉండాలనీ "

"ఇంత అందమైన రాత్రి నీలాంటి అందగత్తెలతో తగువు పెట్టుకోకూడదు "

"కొంచెం బయటకు వెళ్ళండి ఈ రోజు మీ ప్రవర్తన చాలా ఆశ్చర్యంగా ఉంది "

"ఆశ్చర్యంగానా' ''

''కాదా బాబు పుట్టి మూడు సంవత్సరాలు అయ్యింది

"అంతే మూడు సంవత్సరాల తరువాత మీరు ఇలా మాట్లాడటం ఆశ్చర్యంగదూ పెళ్ళికి ముందు హాస్టలు చుట్టూ తిరిగే రోజుల్లో యిలాంటి మాటలే విన్నాను మళ్ళీ మూడు సంవత్సరాల తరువాత చిలుక పలుకు లనిపిస్తూంది ''

"ఏమిటి రాజీ రావుతో అలా ఉన్నావ్ నేనంటేనే నీకు '

"అంతా మీ అనుమానం నేను ఆ నాడు ఎలా ఉన్నానో ఈనాడూ అంతే మీకు గుర్తున్నదో లేదో ఒక నాడు మీ హైదరాబాద్ ప్రియురాలను గురించి అడిగాను భార్యగా నా బాధను చెప్పుకోబోయాను మీరు ఏమ

# వేమన చెప్పని వేదం

మంచి చెప్పు-నీవు చెడ్డవాడవు,
వంచన చేయి - నీ పంచన చేరుతాం
నిజం చెప్పు - నువ్వు అబద్ధాలపుట్ట,
అబద్ధం చెప్పు - బుద్ధిగా వింటాం
ఉపకారం - అది మిరపకాయల కారం,
అపకారం - (చెయ్యడం) వరంగా భావిస్తాం
ఇదీ దర్మం అను - దండ ప్రయోగం తప్పదు,
అధర్మం - అమ్మమ్మ! దైవ సమానం
మర్యాద - మాకు అర్థమే తెలియదు,
అవమానం - అన్న ప్రాసన నాడు అదే ముట్టాం
మాట నిలుపుకోడం - మా జన్మకే లేదు,
మాట తప్పడం - మా దైనందిన కార్యక్రమం
సోదర భావం, సోషలిజం - రాత్రొచ్చే కలలు,
యుద్ధాలు, కేపటిలిజం - అనునిత్యపు సత్యాలు
అమ్మ, నాన్న - అమ్మమ్మో! వొద్దొద్దు,
కొత్త పెళ్ళాం - కట్టుకు తిరగమూ

—భాగవతుల నాగరాజు

---

న్నారో తెలుసా 'రాజీ ఈ నాటినుండీ నా విషయాలు నీకనవసరం, నీ యిష్టం నీది నా యిష్టంనాది, అసూయ ఆడవాళ్ళకు ఉగ్గుపాలతో వస్తూంది నీవు దాన్ని రుజువు చేసున్నావ్ నీకు బ్రతకటం చేతగానప్పుడు కనీసం మరొకరి ఆనందానికి అడ్డుపడగూడదనే జ్ఞానంకూడ నీకు లేదు ఎంత చదువుకుంటే ఏమి లాభం 'సంకుచితత్వం అనుభవించటం చేతగానప్పుడు నోరు మూసుకొని కూర్చోమన్నారు నా ఆనందానికి మీరు అడ్డు రానన్నారు అలా

ఎంతగానో జ్ఞానోపదేశం చేసిన మీరేనా యీనాడు యిలా మాట్లాడుతూంది అలాంటి విశాలహృదయులైన మీరేనా అసూయపడేది మీలాంటి నాగరికులకా సంకుచితత్వం ఆ నాటి నుండీ మనం బయట ప్రపంచానికి భార్యా భర్తలం కలసిమెలసీ పార్టీలకు వెళుతూనే ఉన్నాం అందరూ మనను ఎంతో ఆదర్శమైన దంపతులు అనుకొంటూనే ఉన్నారు మి హోదాకూ భంగం లేదు సమాజంలో మనకు గౌరవం పెరుగుతూనే ఉంది నల్గురి దృష్టిలో మనం నవనాగరికులం"

"ఏమిటి రాజీ గొడవ కోపం ముక్కున పెట్టుకుంటావు"

"మీలా దులుపుకు పోవటం, నటన [illegible]

గావద్దూ దయచేసి మీరు మీ గదికి వెళ్ళండి బాబు లేస్తాడు వాడివంట్లో బాగుండలేదు రేస్తే ఎవరో కొత్తమనిషి గదిలోకి వచ్చారని బెదిరిపోతాడు

రాజీ నీ ప్రవర్తనచాలా గమ్మత్తుగా ఉంది

ఏమండీ తెలియక అడుగుతాను ఈ రోజు ఉదయమేగా మీరు హైదరాబాద్ నుండి వచ్చింది పది రోజులు ఉండొచ్చాక కూడా అంత ఆకలిగా ఉందా అయితే అక్కడ ఉపవాసమేనా

ఏమిటి రాజీ నువు మాట్లాడేది

నేను ఏమీ అనలేదే ఏమీ తెలియనట్లుగా మాట్లాడుతున్నారు మీ హైదరాబాద్ ప్రియురాలు మరొక ప్రియుడ్ని చూసుకుందా రేటు పెంచక పోయారా మరొక ఎట్ట దొరకలేదా పాపం

మీ బాధ నాకు అర్ధం అయ్యింది మీరు ఒకదానికి వప్పుకుంటే

ఏమిటి చెప్పు

మీ పాత హైదరాబాద్ ప్రియురాలి విలువ నెలకు 1500 గదూ ఆమెపై మీకు మోజు పోయింది మోజు ఇప్పుడు ప్రస్తుతానికి నామీదే గదూ కాబట్టి నా వెల నెలకు రెండువేలు మీ మోజుతో పాటు రేటు పెరుగుతుంది

రాజీ హద్దుమీరి మాట్లాడుతున్నావు

హద్దుమీరానా కోపం ఎందుకు చెప్పండి ఎవరి యిష్టం వాళ్ళది ముందుగానే చెప్పానుగా అది నా కండిషను తరువాత మీ యిష్టం బయటకు వెళ్ళండి బట్టలు మార్చుకోవాలి నిదురవస్తోంది

రాజీ నిన్ను నేను

నేను అలవాటు పడతానేమోనని భయపడకండి మీరు ప్రతి నెలా ముందుగానే ఇవ్వాలి ఎప్పుడు ఇవ్వరో ఆ నాటి నుండీ బంద్ మీరు ఈ కండిషనుకు వప్పుకుంటే ఇప్పటినుండీ అమలు పర్చుకోవచ్చు మీ ఇష్టం

* * *

కన్నీళ్ళతో బయటకు వెళుతున్న భర్తను చూసిన రాజీ కళ్ళు నీళ్ళచెరువులే అయ్యాయి తప్పుదారిన పోతున్న భర్తను దారిలోకి తెచ్చుకునేందుకు తానంతనీచంగా మాట్లాడవలసి వచ్చినందుకు గుండెలు ఎండేసే బాధ ననుభవిస్తూ బిడ్డ పక్కన పడి భోరుమంటూ ఏడ్చేసింది రాజీ భారతదేశంలో భార్యగా బ్రతుకుతున్న ఓ స్త్రీ


మీ బంధుమిత్రులను మా సంస్థలో చేర్చి ఇంటినుండియే మని

యార్డరు ద్వారా రూ 17476/- పొందండి

వివరములు ఉచితము

**SRI VIGNESWARA MONEY CIRCULATION**
**Govt Regd No 711, Guindy, Madras 600032**